


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## వైఎస్ఆర్ కడప

మంగళవారం 01 జూలై 2025

పేజీలు - 08




## మామిళ్ళపల్లెలో జోరుగా..
# భూకబ్జా లు!

- నకిలీ అనుబంధ పత్రాలతో విలువైన ప్రభుత్వ స్థలాల అమ్మకం
- సర్వేనంబర్‌లో 39లో ఇష్టానుసారంగా నిర్మాణాలు
- 13.72 ఎకరాల్లో మిగిలింది 5 ఎకరాలే?..
- పట్టించుకోని మండల రెవెన్యూ అధికారులు
- అధికారంలో ఉన్నవారికే జైకొడుతున్న కబ్జాదారులు





కడప బ్యూరో - మేజర్‌న్యూస్

ఏ పార్టీ అధికారంలో ఉన్నా భూకబ్జా దారులు ఆడిందే ఆట.. పాడిందే పాటగా మారింది. అధికార పార్టీ నేతలను మచ్చిక చేసుకుని కబ్జారాయుళ్ళు వారి రాచకార్యాన్ని చక్కబెట్టుకుంటూనే ఉంటారు. విలువైన ప్రభుత్వ ఆస్తులను కొల్లగొడుతూనే ఉంటారు. అధికారులు సైతం వీరికే వత్తాసు పలుతున్నారు. వాస్తవాలను విస్మరించి, మభ్యపెట్టి వారిచ్చే చిల్లరకు అలవాటుపడి రికార్డులను సైతం తారుమారు చేస్తున్నారు. ఈ తరహా వ్యవహారాలు కడప నగరంలో భాగమైన చింతకొమ్మదిన్నె మండలం మామిళ్ళ పల్లెలో జోరుగా సాగుతున్నాయి. సర్వేనంబర్ 39లోని భూమిని ఇప్పటికే మాయం చేశారు. మిగిలిన భూమికి కూడా నకిలీపత్రాలు పుట్టుకొచ్చాయి.

2లో

## పోట్లదుర్తిలో
# హై టెన్షన్...

- ఇద్దరు తాగుడుబోతుల మధ్య నెలకొన్న ఘర్షణ
- రెడ్డి వర్సెస్ నాయుడుల మధ్య వాగ్వివాదం
- ఆదివారం రాత్రి సమయంలో రాళ్ళు వేసుకున్న ఇరు వర్గాలు
- భారీగా చేరుకున్న పోలీసు బలగాలు
- పోట్లదుర్తి లో పోలీస్ బందోబస్తు



2లో

ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్:

ఎర్రగుంట్ల మండల పరిధిలోని పోట్ల దుర్తి గ్రామంలో హై టెన్షన్ నెలకొంది. ఇద్దరు తాగుబోతుల మధ్య నెల కొన్న చిన్న ఘర్షణ చినుకు చినుకు పెద్ద గాలి వాన లాగా నాయుడు వర్సెస్ రెడ్డి వర్గాల మధ్య చిచ్చు తగిలింది. ఆదివారం రాత్రి 11 గంటల సమయంలో నాయుడు వర్సెస్ రెడ్డి ..మిగతా 2పేజీలో

## ఫిర్యాదుదారులకు
# త్వరిత పరిష్కారం

జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ 8లో



## ఫిర్యాదు దారులకు చట్టపరిధిలో న్యాయం

జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ 8లో

## రుచిపచిలేని వంటకాలు
# తినలేం



4లో

# పోట్లదుర్తిలో హై టెన్షన్...



వర్గాల వారు ఇరువురు రాళ్లు వేసుకునే తారాస్థాయికి చేరింది. విషయం తెలుసుకున్న వెంటనే హుటాహుటిన పో లీస్ బలగాలు పోట్లదుర్తి గ్రామాన్ని చేరుకున్నాయి. ప్రత్యేక పోలీసు బల గాలు గ్రామంలో బందోబస్తు నిర్వహిస్తూ ఉన్నారు. పోట్లదుర్తి గ్రామంలో ఉన్న వైన్ షాపు వద్ద ఆదివారం రాత్రి రెడ్డి వర్గానికి చెందిన కొందరు, నాయుడు వర్గానికి చెందిన కొందరు వ్యక్తిగత కారణాలతో ఘర్షణ పడ్డారు. అంతటితో ఊరుకోకుండా మాట మాట పెరిగింది. తోపులాట చోటుచే సుకుంది. అక్కడే ఉన్న కొందరు పోలీసులు సమస్యను సర్దుబాటు చేశారు. తర్వాత రాత్రి 11, 12లమధ్య సమయంలో రెడ్డి వర్గానికి చెందిన కొందరు, నాయుడు వర్గానికి చెందిన కొందరు ఇరు వురు గ్రామంలోని ఆర్టీపిపి రోడ్డుకు వెళ్లే వాటర్ ట్యాంకు వద్ద చేరుకు న్నారు. ఇద్దరు అక్కడే ఉన్న రాళ్లతో వేసుకున్నారు. ఘర్షణ పెద్దది కావడం తో స్థానికులు నుంచి సమాచారం అందుకున్న పోలీసులు బలగాలు వెం టనే గ్రామానికి చేరుకున్నాయి. అప్పటికే ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతా వరణం తారాస్థాయికి చేరుకుంది. పోలీసు బలగాలు అక్కడికి చేరుకోగానే రెండు వర్గాల వారు ఎక్కడి వారు అక్కడే పరారయ్యారు. పోలీస్ బలగా లతో పాటు ప్రత్యేక పోలీసు బృందాలు కూడా గ్రామానికి చేరుకున్నాయి. ఈ విషయంపై ఎర్రగుంట్ల సీఐ నరేష్ బాబును కోరగా ఇద్దరు తాగుబో తుల మధ్య చిన్నపాటి ఘర్షణ నెలకొంది. అన్నారు. అయితే ఇప్పటివరకు ఇరువురు ఇలాంటి ఫిర్యాదు చేయలేదని తెలియజేశారు.

# బ్రహ్మంగారి మఠం గురుకుల పాఠశాలను తరలిస్తే అడ్డుకుంటాం

## సిపిఎం, సిపిఐ.



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:** బ్రహ్మంగారి మఠం మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలను మహా గురుకులంలోకి తరలిస్తే అడ్డుకుంటామని సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ సిపిఐ మండల కార్యదర్శి ప్రభాకర్ లు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని యువకుల పాఠశాల యథావిధిగా కొనసాగించాలని ఆర్డీవో కువినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రహ్మంగారిమఠంలోని గురుకుల పాఠశాల ఎన్నో సంవత్సరాలుగా ఎందరో పేద విద్యార్థులకు విద్యను అందించి ఎంతోమందిని ప్రయోజకులను చేసిందని అలాంటి పాఠశాలను నేడు రాష్ట్ర ప్రభుత్వం జిల్లా అధికారులు కలిసి ఇక్కడి నుంచి తరలించేందుకు ప్రయత్నం చేస్తున్నారని అలాంటి ప్రయత్నాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాలలో సరైన వసతులు లేవనే కారణంతో తరలించాలని అనుకోవడం సిగ్గుచేటు అని వారు అన్నారు. మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో సరైన వస్తువులు కల్పించి యథావిధిగా పాఠశాలను అక్కడే నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి ఆందోళన వుధృతం చేస్తామని వారు హెచ్చరించారు. అనంతరం ఆర్డీఓ గారికి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి సోమిరెడ్డిపల్లి నారాయణ, ఎమ్మార్పీఎస్ నాయకులు పీటర్, సిపిఎం మండల కమిటీ సభ్యులు అజయ్, ఎస్ఎఫ్ఐ నాయకులు దేవా, సందీప్, ప్రదీప్ లో పాల్గొన్నారు.

# మామిళ్ళపల్లెలో జోరుగా భూకబ్జాలు!

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా కేంద్రమైన చింతకొమ్మదిన్నె మండలంలో భూముల ధరలు కడపను మించిపోయాయి. ఈ అవకాశాన్ని సొమ్ము చేసుకుంటూ కొంతమంది కబ్జారాయుళ్ళు ఒక ముఠాగా ఏర్పడి ప్రభుత్వ భూములను కొల్లగొట్టడమే పనిగా పెట్టుకున్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే వారికి జిందాబాద్‌లు కొడుతూ పబ్బం గడుపుకుంటున్నారు. ప్రభుత్వ భూములను కాజేయడమే పనిగా పెట్టుకుని చక్రం తిప్పుతున్నారు. ఏ మాత్రం అవకాశం ఉన్నా తప్పుడు రికార్డులు సృష్టించి భూములను కబ్జా చేయడం వీరికి వెన్నతోపెట్టిన విద్యగా మారింది. ప్రస్తుతం మండల పరిధిలోని మామిళ్ళపల్లి రెవెన్యూ పొలం వీరికి ఆదాయ కల్పతరువుగా మారింది. ప్రధానంగా మామిళ్ళపల్లి పొలం సర్వేనెంబర్ 39 వారికి కాసుల వర్షం కురిపిస్తోంది. నకిలీ అనుబంధ పత్రాలు సృష్టించి, స్థానిక రెవెన్యూ తాసీల్దార్ సంతకాలు ఫోర్జరీ చేసి ఎంచక్కా అత్త సొమ్ము అల్లుడు దానం అన్నట్లు ప్రభుత్వ స్థలం విక్రయిస్తున్నారు. సర్వే నంబర్ 39లో ప్రభుత్వ రికార్డుల ప్రకారం 13 ఎకరాల 72 సెంట్లు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ భూమిని కబ్జారాయుళ్లు చెర పట్టారు. భూమిని విక్రయించి, సొమ్ము చేసుకున్నారు. గత వైసీపీ హాయం నుంచి ఈ వ్యవహారం బహిరంగంగానే సాగుతోంది. దీంతో అప్పట్లో యువగళం పేరుతో యువనేత, ప్రస్తుత మంత్రి నారా లోకేష్ చేపట్టిన పాదయాత్రలో ఈ విషయాన్ని ఆయన దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన లోకేష్ అధికారంలోకి రాగానే పూర్తిస్థాయి విచారణ చేపడతామని, సర్వే నంబర్ 39 భూమిని భూకబ్జారాయుల నుండి కాపాడతామని స్పష్టం చేశారు. నిజమైన వారసులకు, లబ్ధిదారులకు అందజేస్తామని హామీ ఇచ్చారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిన కబ్జా దారులపై ఎటువంటి చర్యలు చేపట్టలేదు. పైగా ఇటీవల ఈ సర్వేనంబర్‌లోని భూమి మరింత కబ్జాకు గురైనట్లు తెలుస్తోంది. తప్పుడు పత్రాలతో జోరుగా విక్రయాలు సాగిస్తున్నట్లు తెలుస్తోంది. అధికార పార్టీ పేరు చెప్పుకుని కొంతమంది కబ్జాదారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. నకిలీ పత్రాలతో కబ్జా చేసి యధేశ్చగా తాత్కాలిక అక్రమ నిర్మాణాలు చేసి అమ్మకాలు సాగిస్తున్నారు. కొందరు వ్యక్తులు, కబ్జాదారులు సర్వేనంబర్ 39లోని భూమికి తాసిల్దార్ సంతకాన్ని ఫోర్జరీ చేసి తయారు చేసిన నకిలీ అనుబంధ పత్రాలతో మదేశ్చగా విక్రయాలు సాగిస్తున్నారు. ప్రధానంగా రైల్వే ఉద్యోగస్తులకు, కూలీలకు సెంట్ల లెక్కన విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. చింతకొమ్మదిన్నె తాసిల్దార్ కార్యాలయంలో కిందిస్థాయిలో పనిచేస్తున్న ఇరువురు ఉద్యోగులు కబ్జా దారులతో కుమ్మక్కై బోగస్ పత్రాల సృష్టికి తెరలేపినట్లు స్పష్టం తెలుస్తోంది. అయితే గతంలో 39 సర్వేనంబర్‌లో అధికారికంగా ఎటువంటి అనుబంధ పత్రాలు ఎవరికి ఇవ్వలేదని అప్పటి తాహసీల్దార్ స్పష్టం చేశారు. మరోవైపు బోగస్ పత్రాల తయారీకి అదే రెవెన్యూ సిబ్బంది సహకరిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు, స్థానిక తాహసీల్దార్ నాగేశ్వరరావు దీనిపై స్పందించి, విచారణ చేపట్టి, నకిలీ అనుబంధ పత్రాలను కట్టడి చేయాల్సి ఉంది. విలువైన ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకుంటారని ఎదురుచూడాల్సిందే.

# కూటమి పాలనలో చేసిన మంచిని ప్రజలకు తెలపాలి

## రేపు బొల్లవరం నుండి సుపరిపాలనలో తొలి అడుగు ప్రారంభం

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** కూటమి పాలనలో చేసిన మంచిని ప్రజలకు తెలపాలని మాజీ ఎంపిపి రాఘవరెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక భారత్ ఫంక్షన్ హాల్ లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని ఆయన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపు ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని మొదటి వార్డు బొల్లవరం నుండి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం మొదలవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో బూత్ లెవల్ నాయకులు మై టిడిపి యాప్ ద్వారా ఇంటింటికి వెళ్లి వారికి ప్రభుత్వం అందించే పథకాలను గురించి వివరించాలన్నారు. సూపర్ సిక్స్ పథకాలలో అమలయ్యే వాటిని తెలపడంతో పాటు, త్వరలో అమలయ్యే పథకాలను గురించి తెలిపి, వారి సమస్యలు తెలుసుకుని పార్టీ రాష్ట్ర శాఖకు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ



ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, టిడిపి నాయకులు ఇ.వి.సుధాకర్ రెడ్డి, బేపారీ జాకీర్, ఆరీఫ్, నల్లబోతుల నాగరాజు, ధనిరెడ్డి రామచంద్రారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ జబీవుల్లా, టౌన్ బ్యాంక్ ఛైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి, వార్డు నాయకులు పాల్గొన్నారు.

# సమాన పనికి సమాన వేతనం కల్పించాలి

## ఆర్జియూకేటీ కాంట్రాక్ట్ గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ అధ్యక్షుడు నజీర్ హుస్సేన్

**వేంపల్లె, మేజర్‌న్యూస్:** ఆర్జియూకేటీ పరిధిలోని అన్ని ట్రిపుల్ ఐటీల్లో కాంట్రాక్ట్ గెస్ట్ ఫ్యాకల్టీ లుగా పనిచేస్తున్న తమకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలని ఆ అసోసియేషన్ అధ్యక్షుడు నజీర్ హుస్సేన్ కోరారు. సోమవారం విజయవాడలోని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ని కలిశారు. ఆ మేరకు తమ సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. 2018 ఏడాదిలో కాంట్రాక్ట్ ఫ్యాకల్టీ నోటిఫికేషన్ తో ఎగ్జామ్ రాసి, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ద్వారా ఎంపికైనట్లు తెలిపారు. తమకు గెస్ట్ ఫ్యాకల్టీ హోదా ఇచ్చారని, తమతో పాటు ఎంపికైన వారికి అసిస్టెంట్ ప్రొఫెసర్ హోదా ఇచ్చారన్నారు. అందుకు కారణం తమకు సెట్, నెట్, పిహెచ్డీ అర్హత లేకపోవడం అన్నారు. వాస్తవానికి తమ నోటిఫికేషన్ లో వీటిని ఖచ్చితంగా ఉండాలని సూచించ లేదన్నారు. తమ తర్వాత ఎంపికైన వారికి నెలకు. 39 వేలు వేతనం కల్పిస్తున్నారన్నారు. తమకు మాత్రం రూ. 25 వేలు ఇస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. దీంతో పాటు కాంట్రాక్ట్ ఉద్యోగులకు రావాల్సిన ఏ బెనిఫిట్ కూడా తమకు దక్కడం లేదన్నారు.



గత ప్రభుత్వంలో తమను తొలగించారని, హైకోర్టు జోక్యంతో తిరిగి విధుల్లోకి చేరామని, కేవలం గత టిడిపి ప్రభుత్వంలో ఎంపికైన సాకుతో తమకు జీఓ 110 ని కూడా వర్తింప చేయలేదన్నారు. తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి ని విన్నవించారు.

# కమలాపురం, జమ్మలమడుగు మరియు ప్రొద్దుటూరు సబ్ జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్‌ల విజిట్

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుశారం గౌరవ ఛైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప. డాక్టర్ సి యామిని వారి సూచనల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, కడప ఎస్.బాబా ఫక్రుద్దీన్ వారు కమలాపురం, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు సబ్ జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్ లను విజిట్ చేశారు. ఈ సందర్భంగా ఆమె రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రాధాన్యత ను తెలియజేశారు. జైలు లోపల ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సహాయం, లీగ ల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టమ్, ఖైదీలతో మాట్లాడి వారి కేసు వివరాలను, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఉచిత న్యాయ సహాయమును సద్వినియోగం చేసుకోవాలన్నారు. తగు సూచనలను సలహాలను ఇచ్చారు. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించారు. ఏవైనా సమ స్యలుంటే కమలాపురం మండల న్యాయ



సమితిని, జమ్మలమడుగు మండల న్యాయ సేవా సమితిని, ప్రొద్దుటూరు మండల న్యాయ సేవా సమితిని మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడపను సంప్రదించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో కమలాపురం, జమ్మలమడుగు, ప్రొద్దుటూర సబ్ జైలుల సూపర్డెంట్ లు, ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటరీలు మరియు ఖైదీలు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి సభ్యత్వం కీలకం

## జనసేన నాయకుడు తుంగ రమణయ్య



**కడప, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో జనసేన పార్టీ బలోపేతం కావాలంటే సభ్యత్వం ఎంతో అవసరమని జనసేన నాయకుడు తుంగ రమణయ్య అన్నారు. ఈ మేరకు జనసేన నాయకుడు రమణయ్య దాదాపు 1100 సభ్యత్వ నమోదు చేయించి వారికి గుర్తింపు కార్డు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా తుంగ రమణయ్య మాట్లాడుతూ జనసేన పార్టీ మా నాయకుడు ఉపమఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు చేయించామని తెలిపారు. రాష్ట్రంలో అన్ని జిల్లాలలో సభ్యత్వం నమోదు కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. జనసేన పార్టీలో క్రియాశీలక సభ్యత్వం ఎంతో అవసరమని అన్నారు. క్రియాశీలక సభ్యత్వం పొందే ప్రతి ఒక్కరికీ ప్రమాద, జీవిత బీమా కూడా అందించనున్నారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కొత్త సభ్యులను చేర్చుకోవడంతో పాటు, పాత సభ్యలను కూడి కొనసాగిస్తామన్నారు. ఈ సభ్యత్యం ఉన్న ప్రతి ఒక్కరికి రూ.5లక్షల బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు తుంగ రమణయ్య తెలిపారు.

# పెద్ద జూటూరులో పీర్లసావిడిని ప్రారంభించిన ఎంపీ వైయస్ అవినాశ్ రెడ్డి

## పాల్గొన్న మండల వైకాపా నాయకులు మరియు ప్రజలు

**వేముల, మేజర్‌న్యూస్:** వేముల మండలం లోని స్థానిక పెద్ద జూటూరు గ్రామంలో కొలువైన మస్తాన్ స్వామి పీర్ల సావిడి ఎంతో ప్రత్యేకమైనదని, అలాగే ఎన్నో మహిమలు కలిగినదని కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం ఉదయం పెద్ద జూటూరు గ్రామంలో ఎంపీ సహాయ సహకారాలతో పాటు గ్రామ ప్రజలు చందాలు వేసుకుని నిర్మించిన పీర్ల సావిడిని వైకాపా మండల కన్వీనర్ నాగేళ్ళ సాంబశివరెడ్డి, వేముల జడ్పిటిసి కోకటం వెంకటబయపు రెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,స్థానిక ఎంపీటీసీ రామచంద్ర రెడ్డి,సర్పంచ్ రామ లక్ష్మమ్మ,మండల పరిశీలకుడు లింగాల రామలింగారెడ్డి, లతో కలిసి ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం మస్తాన్ స్వామి పీరును కూర్చోబెట్టి మత సాంప్రదాయ పద్ధతులలో ప్రార్థనలు నిర్వహించారు.అందులో భాగంగా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ ఈ పీర్లసావిడి ఎంతో పురాతమైనదని,పండుగ కార్యక్రమాలను జరుపుకోవాలంటే ఇబ్బందికరంగా ఉండి శిథిలావస్థకు చేరుతుందని గ్రామ ప్రజలు పార్టీ మండల నాయకులతో చర్చించగా వారు ఈ విషయాన్ని తమ దృష్టికి తీసుకు రావడం జరిగింది అన్నారు.అయితే ఈ విషయంపై తామే స్వయంగా ఈ పీర్ల సావిడిని దాదాపు సంవత్సరం రోజుల క్రితం వచ్చి పరిశీలించడం జరిగిందని, ఈ నిర్మాణం కొరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున సహాయ సహారాలు చేపట్టి నేడు ఈ ప్రారంభోత్సవానికి రావడం జరిగిందని తెలిపారు. కులాలకు మతాలకు వర్గాలకు ప్రాంతాలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ



ఎప్పుడూ అతీతమేనని,తమకు అందరూ సమానమేనని తెలిపారు.అలాగే పండగ వాతావరణాన్ని గ్రామ ప్రజలు ప్రశాంతంగా కలిసిమెలిసి జరుపుకోవాలని గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.అంతకుముందుగా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి గ్రామస్తులు దుశ్యాలువ కప్పి పూలమాలతో సన్మానించి ఘన స్వాగతాన్ని పలికారు.ఈ కార్యక్రమంలో నాయకులు వైస్ ఎంపీపీ మల్ రెడ్డి,నరసింహ రెడ్డి,చప్పిడి విజయ భాస్కర్ రెడ్డి,వేమ నారాయణ రెడ్డి,వెంకట రమి రెడ్డి,శేఖర్,విశ్వం,రాఘవరెడ్డి, నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహా టివి ప్రధాన కార్యాలయం పై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

## ప్రొద్దుటూరు పాత్రికేయులు

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మహా టివి ప్రధాన కార్యాలయం పై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని ప్రొద్దుటూరు పాత్రికేయులు తెలిపారు. సోమవారం తెలుగు జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో ఈ విషయమై స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమానికి తెలుగు దేశం పార్టీ నాయకులు నల్లబోతుల నాగరాజు, రిటైర్డ్ ఎస్పై శంకర్, జనసేన నాయకులు జిలానీబాష, బిజెపి నాయకులు శరత్ బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నజీర్, సిపిఐ నాయకులు సుబ్బ రాయుడు, సిఐటియు నాయకులు సాల్మన్, సృజన శ్రీనివాసులు, దళిత సంఘాల నాయకులు ఎల్లయ్య మాదిగ, రాయలసీమ విద్యార్థి శక్తి నాయకురాలు హరిత తదితరులు పాల్గొని మద్దతు తెలిపారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు పాత్రికేయులు పాల్గొన్నారు.



# ఆ ఉపాధ్యాయుని సేవలు మరువలేనివి



కలసపాడు, మేజర్‌న్యూస్: కలసపాడు మండలం తెల్లపాడు హరిజనవాడలోని గ్రామస్తులు యువత గ్రామంలోని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాణి, ఎస్ఎంసి చైర్మన్ ఆగస్టన్ ఆధ్వర్యంలో గ్రామంలోని పాఠశాలలు పనిచేసే బదిలీ అయిన ఉపాధ్యాయుడు శ్రీపత్తి కుమార్ ను అదేవిధంగా గతంలో ఆ పాఠశాలలో పనిచేసే వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు బి ఎన్ వి ప్రసాద్ ప్రభాకర్ రెడ్డి భాస్కర్ రెడ్డిలకు ప్రస్తుతం ఆ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు నాగరాణి గ్రామ పంచాయతీలో పనిచేస్తూ బదిలీ వెళ్లిన ఉపాధ్యాయులు యమ్. శేఖర్ బాబు ఎన్ శివారెడ్డి పటాన్ మస్తాన్వలి గార్లను ఘనముగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెల్లపాడు పంచాయతీ జడ్పీ హెచ్ ఎస్ ప్రధాన ఉపాధ్యాయులు ఎన్ఆర్వి శివప్రసాద్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి రమణారెడ్డి పాల్గొని గ్రామంలో ఈ ఉపాధ్యాయులను గ్రామపంచాయతీ మొత్తానికి సన్మానించడం గణనీయంగా ఉందని తెలిపారు. అలాగే పిల్లలు కూడా ప్రైవేట్ స్కూళ్లకు పంపియకుండా గవర్నమెంట్ మనకు అనేక పథకాలు వర్తింపజేస్తుందని తెలిపారు. కిరణ్ కుమారు ఉపాధ్యాయుడికి తెచ్చారని కొనియడం జరిగింది. సభాధ్యక్షులు ప్రసాద్‌రెడ్డి నీ మాట్లాడుతూ ఇలా ఉపాధ్యాయులను గౌరవించడం చాలా గొప్ప విషయమని గ్రామస్తులను అభినందించడం జరిగింది. తెల్లపాడు గ్రామ వైసిపి నాయకులు జయన్న మాట్లాడుతూ ఈ గ్రామంలో గతం నుండి ఇప్పటివరకు పని చేసిన ఉపాధ్యాయులు సేవలను కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెల్లపాడు ప్రాథమిక పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయుడు మస్తాన్వలి గ్రామ వాసి వినోద్ కుమార్ ప్రస్తుత తెల్లబడు ప్రాథమిక పాఠశాలలో టీచర్‌గా పని చేస్తూ ఇటీవల బదిలీపై పోరుమామిళ్ళకి టీచర్లను కూడా సన్మానించడం గణనీయంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెల్లపాడు సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ మస్తాన్ విలేజ్ క్లినిక్ ఆఫీసర్ నవీన్ కుమార్ ను కూడా సన్మానించడం జరిగింది. అనంతరం ఆ పాఠశాలలో గత ఎనిమిది సంవత్సరాలుగా సేవలు అందించడం జరిగిందని గ్రామస్తులు తెల్లపాడు ప్రాథమిక పాఠశాలకు బదిలీపై వెళ్లిన కిరణ్ కుమార్ ను బ్యాండ్ మేళాలతో ఊరేగింపు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ సభ్యులు సత్యం ఎస్ఎంసి చైర్మన్ అగస్టిన్, సిఆర్ఎంటి ఓబయ్య ఎమ్మార్పీస్ గ్రామ అధ్యక్షుడు ఓ తిమోతి ఎమ్మార్పీఎస్ గ్రామ కార్యదర్శి ఓ ప్రసన్నకుమార్ ఎమ్మార్పీఎస్ గ్రామ సెక్రెటరీ బద్రి మరియు యూత్ సభ్యులు వద్దు పోగు చందు ఓ అభి గ్రామపెద్ద మనుషులు కందుల ఓబయ్య, కొండే పోగు సుధాకర్, టి. నాగయ్య ఎం జయన్న ఓ ఏబిల్ ఓ లూరుదైయ్య కొండపోగు నరసింహులు అలాగే గ్రామస్తులు ప్రజలు పాల్గొన్నారు.

# జవాన్ దేశాన్ని రక్షిస్తే డాక్టర్ రోగులను రక్షిస్తాడు

## నేడు డాక్టర్స్ డే

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** రాజకీయ నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు మరియు విద్య కోసం న్యాయవాది అయిన ప్రముఖ మరియు ప్రఖ్యాత వైద్యుడు బిధాన్ చంద్ర రాయ్‌ను గౌరవిస్తూ భారతదేశంలో గత 32 సంవత్సరాలుగా (1991 నుండి) ప్రతి సంవత్సరం జూలై 01న జాతీయ వైద్యుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. వైద్యులు దేశ సైనికులు, సరిహద్దుల్లో పోరాడకుండా, ప్రాణాలను కాపాడటానికి మరియు ఆయుర్దాయం మెరుగుపరచడానికి అంకితభావంతో పనిచేసే వారు తమ ప్రాణాలను పణంగా పెడతారు. మానవ ఆరోగ్యం పట్ల వారి సహకారం అంచనాలకు మించి ఉంటుంది. కొవిడ్-19, డిసీజ్ ఎక్స్, ప్లేగు, ఫ్లూ, ఎయిడ్స్, ఎబోలా మరియు ఇతర మహమ్మారి పరిస్థితులకు సాధారణ ప్రజలను రక్షించడానికి వారు ఎల్లప్పుడూ ముందుగా స్పందిస్తారు.

### జాతీయ వైద్యుల దినోత్సవం చరిత్ర

భారతదేశంలో, డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ గౌరవార్థం జూలై 01, 1991న మొదటిసారిగా జాతీయ వైద్యుల దినోత్సవాన్ని జరుపుకున్నారు, ఆరోగ్య రంగానికి ఆయన చేసిన కృషికి నివాళులర్పించడానికి ఇది జరిగింది. డాక్టర్ బిసి రాయ్ పుట్టినరోజు-పెరిషర్, జూలై 01, 1882న జన్మించారు మరియు జూలై 01, 1962న మరణించారు, ఇది ఒక వింత యాదృచ్ఛికం. డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ (01 జూలై 1882 - 01 జూలై 1962) ఒక ప్రసిద్ధ వైద్యుడు, విద్యావేత్త, స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక కార్యకర్త మరియు రాజకీయ నాయకుడు. ఆయన 1948 నుండి 1962 వరకు 14 సంవత్సరాలు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా కూడా ఉన్నారు. ఫిబ్రవరి 04, 1961న, ఆయన అత్యున్నత భారతీయ పౌర పురస్కారం "భారతరత్న"ను అందుకున్నారు. ఆయన ప్రజలకు తన జీవితాన్ని అర్పించారు, అనేక మంది వ్యక్తులకు చికిత్స చేశారు మరియు లక్షలాది మందికి స్ఫూర్తినిచ్చారు. ఆయన మహాత్మా గాంధీ వ్యక్తిగత వైద్యుడు కూడా. 1976 సంవత్సరంలో, వైద్యం, సైన్స్, ప్రజా వ్యవహారాలు, తత్వశాస్త్రం, కళలు మరియు సాహిత్య రంగాలలో పనిచేస్తున్న ప్రముఖ వ్యక్తిని గుర్తించడానికి అతని జ్ఞాపకార్థం బిసి రాయ్ జాతీయ అవార్డును స్థాపించారు.

### వైద్యుల ప్రాముఖ్యత మరియు పాత్ర

వైద్యులు సమాజంలో కీలక పాత్ర పోషిస్తారుబీ వారు రోగుల శ్రేయస్సు కోసం తమ జీవితాలను అంకితం చేస్తారు, వ్యాధి లేదా పరిస్థితి నుండి వేగంగా కోలుకోవడానికి మరియు వారి జీవన నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడతారు. వారు వైద్య శాస్త్రాన్ని బాగా అర్థం చేసుకుంటారు మరియు రోగుల వైద్య పరిస్థితులకు చికిత్స చేయడానికి, ఆయుర్దాయం పెంచడానికి వారి జ్ఞానాన్ని అంకితం చేస్తారు. రోగులు మరియు వారి బంధువులు దాడి చేసినప్పటికీ వైద్యులు ఎప్పుడూ వదులుకోని అనేక సంఘటనలలో. సాధారణ ప్రజలకు వారి వైద్య సేవలను కొనసాగించారు. వారి సహకారాన్ని మరియు అవిశ్రాంత ప్రయత్నాలను ఎవరూ మరచిపోలేరు.



### జాతీయ వైద్యుల దినోత్సవం యొక్క ప్రాముఖ్యత

సమాజంలో వైద్యుల పాత్రల ప్రాముఖ్యతను గుర్తించి, అభినందించడానికి భారతదేశంలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని జరుపుకుం టారు. ఇది వైద్యులు రోగి సంరక్షణలో అందించే ప్రాముఖ్యత, ముఖ్యమైన పాత్రలు మరియు బాధ్యతలను సాధారణ ప్రజలు తెలుసుకోవడానికి కూడా సహాయపడుతుంది. ఈ ప్రత్యేక రోజున, ప్రతి భారతీయుడు తమ దేశ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి తమ జీవితాలను అంకితం చేసే నైపుణ్యం కలిగిన వైద్య నిపుణులను కలిగి ఉన్నందుకు గర్వపడాలి మరియు వైద్య అత్యవసర పరిస్థితుల్లో వారి ప్రయత్నాలు మరియు సహకారాలకు కృతజ్ఞతతో ఉండాలి. వైద్య అత్యవసర పరిస్థితులు మరియు మహమ్మారి పరిస్థితులను అధిగమించడంలో సాధారణ ప్రజలకు సహాయం చేయడంలో ప్రతి వైద్యుడు చేసిన కృషిని ప్రతి భారతీయ పౌరుడు నివాళులర్పించాలి మరియు అభినందించాలి. కొవిడ్-19 మహమ్మారి సమయంలో వైద్య సిబ్బంది (వైద్యులు మరియు నర్సులు) చేసిన వీరోచిత ప్రయత్నాలు చెరగనివి, అయినప్పటికీ నేడు ప్రపంచం కరోనా వైరస్ నుండి విముక్తి పొందింది.

# మంచి వ్యక్తిత్వం మనిషిని పరిమళింపజేస్తుంది !

## స్పెషల్ కలెక్టర్ పదవీ విరమణ సన్మాన సభలో జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి

**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:** మంచి వ్యక్తిత్వం, విధి నిర్వహణలో మచ్చలేని సేవలు ఒక ఉద్యోగి యొక్క జీవితాన్ని ప్రశంసల కుసుమాలతో పరిమళింపజేస్తాయని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ లోని పిజిఆర్ఎస్ హాలులో.. జిఎన్ఎస్ఎస్ స్పెషల్ కలెక్టర్ జి. శ్రీనివాసులు, తెలుగుగంగ ప్రాజెక్టు డివిజన్-1 డిప్యూటీ కలెక్టర్ పుల్లయ్య, జిఎన్ఎస్ఎస్ స్పెషల్ కలెక్టర్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ సుబారెడ్డి ల పదవీ విరమణ ఆత్మీయ అభినందన సభకు జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రజల జీవితంలోకి తొంగి చూసినపుడే.. వారి స్థితిగతులు, సాధక బాధలు అర్థం అవుతాయన్నారు. విధి నిర్వహణలో పారదర్శకంగా పని చేసినప్పుడే.. అధికారులకు అన్ని స్థాయిల నుండి గుర్తింపు, ప్రశంసలు అందుతాయన్నారు. 30 ఏళ్ళ పైబడిన తమ రెవెన్యూ సర్వీసులో శ్రీనివాసులు గారు స్పెషల్ కలెక్టర్, డిఆర్వో హెూదాల్లో పని చేశారని, అలాగే పుల్లయ్య గారు డిప్యూటీ కలెక్టర్ గా మరిన్ని హెూ, సుబ్బారెడ్డి సీనియర్ అసిస్టెంట్‌గా అనేక కీలకమైన బాధ్యతలను నిర్వహించారన్నారు. వీరందరూ ఒకే రోజు పదవీ విరమణ పొందడం రెవెన్యూ సర్వీసులో వారి బాధ్యతాయుతమైన సేవలను గుర్తు చేస్తుందన్నారు. జీవితంలో ప్రతి వ్యక్తికి కుటుంబం అనేది ఒక బాధ్యతాయుతమైన బంధం అని.. పదవీ విరమణ తర్వాత ఎలాంటి ఉద్యోగ ఒత్తిళ్ళు లేని.. ప్రశాంత శేష జీవనాన్ని కుటుంబ సభ్యులతో గడిపేందుకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. అంతేకాకుండా.. సమాజంలో పేదరికాన్ని పూర్తిగా తుడిచిపెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న పి-4 విధానంలో భాగస్వామ్యం అవుతూ..



విశ్రాంత జీవితంలో సమాజ సేవ చేస్తూ కూడా తరించవచ్చున్నారు. ఎంతో కాలం పాటు.. ఉద్యోగ జీవితంలో పై అధికారులకు సహకారం అందించిన ఉద్యోగులను జీవితాంతం గుర్తుంచుకుంటారన్నారు. పదవీ విరమణ ప్రతి ఉద్యోగికి ఒక మధుర జ్ఞాపకం అని.. అలాంటి రోజును ఆనందంగా గడిపేలా.. ఉద్యోగులు అందరూ కూడా బాధ్యతాయుతంగా పనిచేసేయాలని, ఉద్యోగ కాలమంతా కర్తవ్య నిబద్ధతతో పని చేయాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు, పుల్లయ్య, సుబ్బారెడ్డిలను శాలువా, పూలమాలలతో సన్మానం చేశారు. ఆయా విభాగాల ఉద్యోగులు జ్ఞాపికలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డిఆర్వో వెంకటపతి, జిఎన్ఎస్ఎస్ నూతన స్పెషల్ కలెక్టర్ నీలమయ్య, సీపీవో హాజరతయ్య, డిప్యూటీ కలెక్టర్ శాంతమ్మ, అన్ని సెక్షన్ల సూపరింటెండెట్లు, సీనియర్ అసిస్టెంట్లు, తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# లక్షల ప్రదర్శనలకు నోచుకున్న 'సత్య హరిశ్చంద్ర'

## ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** 100 సంవత్సరాల క్రితం బలిజేపల్లి లక్ష్మీకాంతకవి రచించిన సత్యహరిశ్చంద్ర నాటకం ఇప్పటికీ లక్షలాది ప్రదర్శనలతో కోట్లాది ప్రేక్షకుల హృదయాల్ని ఆకర్షించిందని వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. సోమవారం వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో కడప రాజీవ్ కల్చరల్ క్లబ్ లో బలిజేపల్లి వారి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మొదట ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లక్ష్మీకాంతకవి గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడని, ఆయన జైలులో ఉన్నప్పుడు హరిశ్చంద్ర నాటకాన్ని రాశారని అన్నారు.ఆనాటి స్వాతంత్ర్య ప్రభావం నాటకంలో కనిపిస్తుందని, హరిశ్చంద్రుడు కాటి కాపరి పాత్రలో బానిసగా ఉన్నందున కాటికాపరిని బానిసత్వానికి ప్రతీకగా ఎంచుకొని ఆ బానిసత్వం నుండి భారతజాతికి విముక్తి కలిగించాలన్న లక్ష్యంతోనే రాశారని తెలిపారు. డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి మాట్లాడుతూ నటునిగా, సంగీత కళానిధిగా,నాటక సమాజ స్థాపకునిగా, సినిమా రచయితగా లక్ష్మీకాంతకవి బహుముఖ ప్రజ్ఞాశాలిగా కొనియాడారు. విశ్రాంత ఉపాధ్యాయులు జీవకళ సత్యనారాయణ ప్రసంగిస్తూ తెలుగులో వచ్చిన వందలాది సత్య హరిశ్చంద్ర నాటకాల్లో బలిజేపల్లి వారి హరిశ్చంద్ర మేల్బంతని,ఆయన కీర్తి కిరీటానికి ఇది కలికితురాయి అన్నారు. లఘుచిత్ర దర్శకుడు ఏవీఎస్ రాజు ప్రసంగిస్తూ తెలుగులో వచ్చిన ఈ నాటకంతోనే అనేక భాషల్లో హరిశ్చంద్ర చిత్రాలు తీశారన్నారు. హరిశ్చంద్ర పాత్ర పోషిస్తున్న బ్యాంకు గంగయ్య ఆ పాత్ర ద్వారా తన అనుభవాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా హరిశ్చంద్ర నాటకం లో ప్రధాన పాత్రలు పోషిస్తున్న విశ్రాంత ఎమ్మార్వో నేలటూరి వెంకటసుబ్బయ్య, విశ్రాంత ఉపాధ్యాయులు మాలేపాటి అనంత సుధాకర సత్యనారాయణ, పురోహితులు నెరియనూరి ప్రకాష్ శర్మలను సత్కరించారు. కార్యక్రమంలో రంగస్థల కళాకారులు ఆర్టీసీ ప్రకాశం, మందల మురళి, బాల ఓబయ్య, రామలింగయ్య, వెంకటసుబ్బయ్య,జేమ్స్ బాబు పాల్గొన్నారు.

# కోమన్నోతల హైస్కూల్‌లో రుచిపచిలేని వంటకాలు తినలేం అంటున్న విద్యార్థులు

**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని కోమన్నూతల జిల్లా పరిషత్ హై స్కూల్లో కూటమి ప్రభుత్వం ఇటీవల మధ్యాహ్న భోజనానికి సన్నబియ్యాన్ని ప్రవేశపెట్టినప్పటికీ అక్కడున్న వంటవారు రుచి పచి లేని కూరలవళ్ళ తాము కడుపునిండా భోజనం చేయలేకపోతున్నామని విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. పప్పు నీళ్ల పప్పు చేస్తున్నారని విద్యార్థులు, రసం చేస్తే నీళ్లు, పసుపు, నాలుగు టమోటాలు వేసి తరవాత కూడా పెట్టకుండా రుసి పసి లేకుండా కూరలు చేస్తున్నారన్న విద్యార్థులు, చెట్నీ చేస్తే ఉత్త నీళ్లే అంటున్న విద్యార్థులు, స్కూల్లో అన్నం తినలేక ఇంటికి వెళ్లి తింటున్నామంటున్న విద్యార్థులు. అలాగే తరగతి గదులలో శుభ్రత లోపాలు ఏడవ తరగతి గదిలో పక్కన మరుగుదొడ్డి నిర్మాణం సమయం లో ఉపయోగించి మిగిలిపోయిన ఇటుకలు, కర్రలు, డ్రమ్ములు ఇప్పటికీ గదిలో అలాగే ఉంచారు.దీనివల్ల తరచూ ఈ గదిలో పాములు, జెర్రీలు, ఎలకలు, వస్తున్నాయని తలుపు తెరిచిన వెంటనే భయం వేస్తోంది అని విద్యార్థులు తెలిపారు. పాఠశాలలో శుభ్రత పరిస్థితి అత్యంత నిరాశాజనకంగా ఉంది. స్కూల్‌లోనీ స్వీపర్ వారానికి కేవలం ఒక్కరోజే తరగతులను శుభ్రం చేస్తున్నదని శుభ్రం చేస్తూ తమ బ్యాగుల్ని తరచూ బయటకి విసరేస్తూందని విద్యార్థులు తెలిపారు. దీంతో పిల్లలే తరచూ గదులను శుభ్రం చేసుకుంటున్నామని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల వేదన మేము వంటల నాణ్యత, గదుల పరిస్థితుల గురించి ఎప్పటికప్పుడు వంట వాళ్ళకి స్వీపర్ కి చెబుతున్నాం. కానీ ఫలితాలు కనిపించడం లేదు అని పలువురు ఉపాధ్యా







యులు తెలిపారు. స్కూల్లో ఆరో వాటర్ కూడా పనిచేయకుండా నిరుపయోగంగా ఉందన్న విద్యార్థులు, వాటిని తక్షణమే రిపేరు చేయించి ఆరో వాటర్ అందించాలని విద్యార్థులు కోరారు. బాత్రూం బ్యాక్ సైడ్ గుంతలు తీసి దానికి పైకప్పు లేకుండా నిరుపయోగంగా వదిలేశారు. ఒక స్కూల్ ఆవరణంలో అలా ఉంచితే ఎంత ప్రమాదం అర్థం చేసుకోవాలని విద్యార్థులు అన్నారు ఇప్పటికైనా స్కూల్ యాజమాన్యం స్పందించి వీటిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు.

# సందడిచేయనున్న మొహరం వేడుకలు

## గ్రామాల్లోనిచావిడిల్లలో కొలువైన పీర్లు



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** ప్రతి ఏటా గ్రామాలలో మొహరం వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు ఇప్పటికే పీర్ల చావడీలల్లో కొలువైన పీర్లకు ఈ వారం రోజులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు మొహరం పండుగ అనంతరం పీర్లను శుభ్రపరిచి ప్రత్యేకమైన చెక్క పెట్టెలలో భద్రపరుస్తారు మొహరం రోజులు ప్రారంభం కావడంతో పెట్టలల్లో భద్రపరిచిన పీర్లను ప్రత్యేక అలంకరణలో పీర్ల చావడీలల్లో ఉంచారు హిందూ ముస్లిం అనే తేడా లేకుండా గ్రామాలలో ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ పీర్ల ఊరేగింపులలో పాల్గొంటారు రాజుపాళెం మండలంలోని టంగుటూరు,గోపాయపల్లె గ్రామంలో సోమవారం నుంచి మొహరం సందడి మొదలైంది పీర్ల చావడీల వద్ద గుండాలు ఏర్పాటు చేసి ప్రతిరోజు సాయంత్రం నైవేద్యం పూజలు నిర్వహిస్తారు టంగుటూరు గ్రామంలో వెలసి ఉన్న బాబా ఫక్రుద్దీన్ పీరు అత్యంత ప్రసిద్ధిగాంచింది ఈ గ్రామంలో వచ్చే గురువారం చిన్న సర్కస్ శుక్రవారం విడిదినం శనివారం పెద్ద సర్కస్ ఆదివారం మొహరం పండుగను జరుపుకుంటారు పీర్ల ఊరేగింపు అనంతరం ఈ పీర్లను కుందూ నదిలోశుభ్రపరిచి మళ్లీ ప్రత్యేక పెట్టెలో భద్రపరుస్తారు గోపాయపల్లె గ్రామంలో పీర్ల పండగ ప్రారంభమైంది ఇక్కడ లాలు స్వామి బాబా ఫక్రుద్దీన్ స్వామి పీర్లును భక్తిశ్రద్ధలతో కొలుస్తారు వీటితోపాటు చిన్న పీర్లు ఈ వేడుకలో పాల్గొంటాయి ఈ గ్రామంలోఆదివారం అత్యంత వేడుకగా పీర్ల ఊరేగింపు నిర్వహిస్తారు.

# పాఠశాల విద్యార్థుల భవిష్యత్ నాకు ముఖ్యం

## వనిపెంట గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నిర్మల

**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని వనిపెంట గురుకుల పాఠశాలలోని విద్యార్థుల భవిష్యత్త నాకు ముఖ్యమని ప్రిన్సిపల్ వి. నిర్మల అన్నారు.గిరిజన ఎస్ సి విద్యార్థి లోకేశ్వరికి, టి సి ఇచ్చి పంపిన విషయంపై సోసియల్ మీడియాలో వస్తున్న కథనాన్ని దృష్టిలో పెట్టుకొని కొందరు ఆ పాఠశాలలోని విద్యార్థులతో మాట్లాడగ గత ప్రిన్సిపల్ ఉన్నప్పటికి నిర్మల మేడం ప్రిన్సిపల్ గా వచ్చినప్పటికి స్కూల్ లో విద్యతో పాటుగా క్రమశిక్షణ, విద్యార్థుల భద్రత, ఆహారం నాణ్యత చదువులో క్రమశిక్షణ మేము నేర్చుకున్నామని అన్నారు.. మాకు మమ్ములను నిర్మల మేడం ఎంతో ప్రేమగా పిలుస్తారని విద్యార్థులు తెలిపారు. ఇక్కడ ఒక ఎస్సీ విద్యార్థి పైన తీసుకున్న చర్య కాదని, చదువు దృష్టిలో పెట్టుకుని విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారాన్ని తెలియజేయడం జరిగిందని. విద్యార్థుల విషయాల్లో చదువు, వారు చేస్తున్న సమస్యలపై గురుకుల పాఠశాల టీచర్స్, మరియు వాచ్ మెన్స్ అందరూ విద్యార్థి ప్రవర్తనల వల్ల ఇబ్బందులకు గురి అవుతూ వస్తున్నామన్నారు. అంతేకాకుండా చదువుల విషయంలో ఎంత శ్రద్ధ తీసుకున్న ప్రత్యేక క్లాసులు తీసుకున్న వారిలో మార్పు రాకపోవడంపై మిగిలిన విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని వారి తల్లిదండ్రులకు తెలియజేస్తూ కొన్ని చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ విషయాలన్నీ పై అధికారుల దృష్టికి తీసుకెళ్ళామన్నారు. పూర్తి విషయం తెలియకుండా మాపై కొందరు




ఆరోపణలు చేస్తున్న విషయాలు ఆలోచించుకోవాలని గురుకుల పాఠశాలలో 400 నుండి 500 మంది విద్యార్థులు ఉన్నారని వారి భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని చదువు, క్రమశిక్షణ, ఇతర విషయాలలో ఇబ్బందులు కలవకుండా ప్రభుత్వ ఆదేశాలతో విద్యపై దృష్టి పెట్టి మంచి నడవడిక, క్రమశిక్షణ, మంచి మార్కులతో గురుకుల పాఠశాలకు మంచి పేరు తేవాలన్నదే మా ఉద్దేశమని తల్లిదండ్రులకు మరియు మీడియాకు తెలియజేశారు.

# గ్రామాలలో లోపించిన పారిశుధ్యం

### రోడ్లపై ఎక్కడబడితే అక్కడ చెత్తచెదారం

### చిలంకూరులో చెత్తాచెదారంతో ప్రధాన రహదారిలో నిండిపోయిన డ్రైనేజీ



**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** ఎర్రగుంట్ల మండల పరిధిలోని పలు గ్రామాలలో పారిశుధ్య లోపించింది. గ్రామాలలో రోడ్లపైన ఎక్కడబడితే అక్కడ చెత్త చెదారం వ్యర్థ పదార్థాలతో నిండిపోతున్నాయి. దీంతో గ్రామ ప్రజలు దుర్వాసనతో దోమల తో ఇబ్బందులు పడుతున్నట్లు రాబోతున్నారు ప్రధానంగా మండలంలో చిలంకూరు గ్రామం మేజర్ పంచాయతీగా గుర్తింపు ఉంది. ఈ గ్రామం లో ముద్దనూరు రోడ్డు, ఎర్రగుంట్ల రోడ్డు వైపున డ్రైనేజీ పూర్తిగా వేస్టేజ్ వస్తువులుతో నిండి ఉంది. పోట్లదుర్తి గ్రామం పరిధిలో కూడా రోడ్లపైనే చెత్తాచెదారం దర్శన మిస్తాయి. ఇప్పటికైనా సంబంధిత అధికా రులు చర్యలు తీసుకొని పారిశుద్ధ్యని తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు

# ప్రజా ఫిర్యాదులపై వెంటనే స్పందించాలి

### మండల అధికారులు తప్పక హాజరు కావాలి : తహసిల్దార్ యేమిరెడ్డి సంజీవరెడ్డి



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించే అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని తహసిల్దార్ యెమిరెడ్డి సంజీవరెడ్డి మండల అధికారులను ఆదేశించారు. సోమవారం మండల తహసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆయన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన అర్జీలకు అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ జరిపి వారికి న్యాయం చేయాలన్నారు. అర్జీదారులు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోగా తప్పని సరిగా పరిష్కరించాలని ఆయన సూచించారు. పలువురు ఫిర్యాదు దారులు వివిధ రకాల అర్జీలు అందించారు. వీటిని వెంటనే సంబంధిత అధికారులు పరిష్కరించాలని అయా శాఖల అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం మండల తహసిల్దార్ కార్యాలయంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని ఆయన కోరారు. ఈ విషయంపై అన్ని శాఖల అధికారులకు నోటీసులు పంపించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివకుమార్,వీఆర్వోలు పాల్గొన్నారు.

## జగన్మాతశ్రీ ఈశ్వరీ దేవి మఠంలో హుండీలు లెక్కింపు




**బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్** జగన్మాత శ్రీ ఈశ్వరీదేవి మఠం నందు హుండీల ద్వారా భక్తులు సమర్పించుకున్న కానుకలు సోమవారం ఆలయ ప్రాంగణంలో లెక్కించగా రు 5,01,333 ఆదాయం వచ్చినట్లు ఈశ్వరి దేవి మఠం కార్య నిర్వహణ అధికారి జగన్మోహన్ రెడ్డి తెలిపారు. మఠాధిపతులు శ్రీ వీరశివకుమార స్వాముల వారు, దేవాదాయశాఖ రాజంపేట తనిఖీ అధికారి జనార్ధన్ సమక్షంలో ఈ లెక్కింపు కార్యక్రమంలో భక్తులు, స్థానిక ఏపీజీబీ బ్యాంకు సిబ్బంది, శ్రీ ఈశ్వరి దేవి మఠం మఠాధిపతులు సోదరుడు శ్రీసంపత్‌కుమార్ స్వామి, మఠం సిబ్బంది, భక్తులు ఈ హుండీ కానుకలును లెక్కించారు. నాలుగు నెలలకు సంబంధించిన హుండీలు లెక్కించి నట్లు తెలిపారు.

# గురుపౌర్ణమికి ఏకైక ఆరాధ్యుడు శ్రీ కృష్ణ భగవానుడు

### త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ గ్రంథాల ప్రచారం

**పులివెందుల మేజర్ న్యూస్** వచ్చేనెల 10 వ తేదీన రాబోవు గురు పౌర్ణమి పండుగ ను పురస్కరించుని శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారి దివ్య ఆశీస్సులతో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక కడప కమిటీ అధ్యక్షుడు నవనీశ్వర్ రెడ్డి,సభ్యుల ఆధ్వర్యంలో కడప మండలం లోని దేవుని కడప లో త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ గ్రంథాల ప్రచారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుడిని మాత్రమే జగద్గురువు గా పూజించాలో గొప్పతనం గురించి వివరించారు.దేవుడే మనిషిగా జన్మిస్తే ఆయనను మాత్రమే గురువు అని అనాలన్నారు. ఆషాడ మాసం లో చంద్రుడు గుండ్రంగా పెద్దగా ఉండుట వలన గురుపౌర్ణమి గా నిర్ణయించి సాక్షాత్తు శ్రీ కృష్ణుడు ని మాత్రమే జగద్గురువు గా భావించి గురు పూజ చెయ్యాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ఇందూ జ్ఞాన వేదిక- ప్రబోధ సేవా సమితి సభ్యులు కె వెంకట రమణ, సి ఈశ్వర్, పీ సదానందుడు, జి ఎల్లారెడ్డి, రామనాథం పాల్గొన్నారు.



## నేటి నుంచి పాతూరు గ్రామంలో టీటీడీ వారి ధార్మిక కార్యక్రమాలు



**బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్** :నేటినుంచి మండల కేంద్రం, పాతూరు వీధిలో వెలసియున్న శ్రీ కోదండ రామస్వామి దేవస్థానం నందు నందు తిరుమల తిరుపతి దేవస్థానం కడప శాఖ వారి ఆధ్వర్యంలో ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రాం అసిస్టెంట్ టి.గోపి బాబు తెలియ జేశారు. నేడు అనగా మంగళవారం నుండి ఈనెల 4వ తేదీ శుక్రవారం వరకు ధార్మిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుం దన్నారు. చివరి రోజైనా శుక్రవారం కుంకుమ పూజ జరుగుతుందని,అందువల్ల ప్రతి ఇంటి లోని ప్రతి ఒక్క స్త్రీ మూర్తులు తప్పక విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రిటైర్డ్ ప్రిన్సిపాల్, ఉపన్యాసకులు సి.వెంకట సుబ్బారెడ్డి కోరారు.

# కార్పొరేషన్ రుణాలు మంజూరుకు జాప్యమేల?



**కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, బీసీ కార్పొరేషన్ రుణాలు నిరుద్యోగులకు మంజూరు చేయడంలో జాప్యమేలా అని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ తెలిపారు.సోమవారం కడప కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్‌కి డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ,బీసీ కార్పోరేష్ ద్వారా నిరుద్యోగులకు రుణాలు మంజూరు కోసం దరఖాస్తులు స్వీకరించి బ్యాంకుల ద్వారా ఇంటర్వ్యూలు నిర్వహించారని తర్వాత నిరుద్యోగులకు అర్హుల జాబితా విడుదల చేయలేదని రుణాలు మంజూరు చేయకుండా జాప్యం చేయడం జరుగుతున్నదని అన్నారు.నిరుద్యోగులు రుణాల కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు.రుణాలు మంజూరు అయితే స్వయం ఉపాధికి నిరుద్యోగులకు ఉపయోగపడుతుంది అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయకుండా ఎస్సీ, బీసీ,మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రెబ్బా.నరసింహులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ ప్రతి ఒక్కరికీ సర్వ సాధారణం

### ఎస్.ఈ వెంకట రామయ్య

**కడప టౌన్, మేజర్‌న్యూస్:** ఉద్యోగ విరమణ అనేది ప్రతి ఒక్కరికీ సర్వ సాదారణమని, పూల వీరయ్య సేవలు అభినందనీయమని ఎస్. ఈ. లు వెంకట రామయ్య, ఎల్.మధు సూధన్ రెడ్డిలు అన్నారు.సోమవారం మామిళ్ళ పల్లె లోని తెలుగు గంగ కార్యాలయం పంక్షన్ హాలులో వీరయ్య పదవి విరమణ సభ ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ 1984 లో జేటివో గా జాయిన్ అయిన వీరయ్య 41 సంవత్సరాలు పనిచేసి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్.టి.ఆర్ సబ్ డివిజన్ పార్నపల్లె 41నందు ఉద్యోగ విరమణ చేశారని చెప్పా రు.వీరయ్య అందరికీ స్ఫూర్తి దాయకమన్నారు. అనంతరం రిటైర్డ్ స్టాటిస్టికల్ ఆఫీసర్, సేవా స్తంభ్ కడప జిల్లా అద్యక్షులు దాసరి సుధాకర్ మాట్లాడుతూ పూల వీరయ్య ఇటు ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూనే, అటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఉద్యోగుల సమస్యలపై ఎన్నో పోరాటాలు చేశారని చెప్పారు. అనంతరం వీరయ్య, భాగ్యమ్మ దంపతులను సన్మానించారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర జనరల్ సెక్రటరీ స్వరూప్ దత్, ఫైనాన్స్ సెక్రటరీ మల్లికా ర్జున, సహచర ఉద్యోగులు,సిబ్బంది, బంధు మిత్రులు పాల్గొన్నారు.



# ఉద్యమాల పుట్టినిల్లు ఎస్టీయులో సభ్యులుగా చేరండి

## ఐఆర్ ప్రకటించకపోతే ఉద్యమం తప్పదు : సభ్యత్వ నమోదులో ఎస్టీయు నాయకులు




**కలసపాడు మేజర్ న్యూస్** ఎన్నోరకాల ఉద్యమాలను ముందుండి నడిపించిన మాతృసంఘం ఎస్టీయు అని ఆ సంఘ రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి, జిల్లా నాయకులు పేర్కొన్నారు. సభ్యత్వనమోదు కార్యక్రమంలో భాగంగా మండలశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకటరెడ్డి, ప్రసాద్ ఆధ్వర్యంలో కలసపాడులో జరిగిన కార్యకర్తల సమావేశంలో రమణారెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి పూర్వమే 1947 జూన్ 9వ తేదీన ఆవిర్భవించినది మొదలు ఈనాటి వరకు ఉపాధ్యాయ,విద్యారంగ సంక్షేమమే ధ్యేయంగా ఎస్టీయు పనిచేస్తుం దన్నారు.గత ప్రభుత్వాలపై పోరాడి సాధించుకున్న ఎన్నో రకాల ప్రయోజనాలకు నేటి ప్రభుత్వాలు తూట్లు పొడిచేలా వ్యవహరించడం సరికాదన్నారు. జిల్లాకార్యవర్గ సభ్యులు ఎం.శేఖర్ బాబు, ఎస్వీ.సత్యనారాయణలు మాట్లాడుతూ పదకొండవ పీఆర్సీ గడువు ముగిసి రెండు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ నేటికి కూడా పీఆర్సీ కమీషన్‌ను నియమించక పోవడం, మధ్యంతరభృతి ప్రకటించకపోవడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే పీఆర్సీ ప్రకటించి, 30 శాతం ఐఆర్ ప్రకటించాలన్నారు. పెండింగులో ఉన్న నాలుగు డిఎలను ప్రకటిం చాలని, పదకొండో పీఆర్సీ బకాయిలు చెల్లిం చాలని డిమాండ్ చేశారు. పదవీవిరమణ చెందిన ఉద్యోగ ఉపాధ్యాయుల గ్రాట్యుటీ,హాఫ్ పెలీవ్ ఎన్ క్యాష్ మెంట్ చెల్లించక పోవడం తీవ్ర అన్యాయమన్నారు.సమస్యల పరిష్కారంలో మొండిగా వ్యవహరిస్తే భారీ ఉద్యమానికి శ్రీకారం చుట్టక తప్పదన్నారు. కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు శివారెడ్డి,విజయ భాస్కర్‌రెడ్డి, వినోద్‌కుమార్, నాగిరెడ్డి, రాజారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు బి.భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యసభ అధ్యక్షులుగా బుశెట్టి రామ్మోహన్ రావు



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** వాసవాంబ దయతోనే 8వ సారి ఆర్యవైశ్యసభ అధ్యక్ష పదవిని పొందానని ఆర్యవైశ్యసభ అధ్యక్షునిగా ఎన్నికైన బుశెట్టి రామ్మోహన్ రావు తెలిపారు. సోమవారం స్థానిక అమ్మ వారిశాలలో ఆర్యవైశ్య సభ నూతన కమిటీ ఎన్నికలు జరిగాయి. 24 మంది సభ్యులతో కార్యవర్గం, ముగ్గురు జనరల్ సభ్యులతో నూతన కార్యవర్గం సోమవారం ఏర్పాటైంది. సభ అధ్యక్షులుగా 8వ సారి బుశెట్టి రామ్మోహన్ రావు, 7వ సారి ఉపాధ్యక్షులుగా జొన్నలగడ్డ రవీంద్రబాబు, కార్యదర్శిగా 4 వ సారి మురికి నాగేశ్వరరావు, ట్రెజరర్ గా జాలాది పరమేష్ ఎన్నికయ్యారు. రాబోయే మూడేళ్లలో ఆర్యవైశ్య సభ అభివృద్ధి కోసం, ఆధ్యాత్మిక కార్యక్రమాలను మరింత మెరుగ్గా నిర్వహించేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా కొత్త కమిటీ సభ్యులు వివరించారు.

# ప్రశాంతంగా కౌన్సిల్ సమావేశం

## ఏకగ్రీవంగా అజెండా ఆమోదించిన కౌన్సిల్




**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ప్రొద్దుటూరు మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ భవనంలో సోమవారం ఏర్పాటు చేసిన కౌన్సిల్ సమావేశం ప్రశాంతంగా సాగింది. దాదాపు 12 అంశాల అజెండాతో నిర్వహించిన ఈ సమావేశంలో అన్ని అంశాలను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించారు. నూతన మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి కౌన్సిల్, అధికారులకు పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ ఛైర్మన్ బంగారు రెడ్డి రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పారిశుధ్యం మెరుగుపరిచేందుకు, దోమల నివారణకు చర్యలు చేపట్టాలని, ఫాగింగ్ నిర్వహించాలని వివరించారు. కౌన్సిలర్ వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ తన వార్డులో రోడ్డుపై చిన్న పాటి వర్షానికి నీరు నిలిచి ప్రజలకు ఇబ్బంది కరంగా మారిందని, చర్యలు తీసుకోవాలని కౌన్సిల్‌ను కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, అధికారులు పాల్గొన్నారు.

# వైకాపా సమావేశంలో పులివెందుల మైనార్టీ నేతలు



**సింహాద్రిపురం మేజర్ న్యూస్** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర స్థాయి సమావేశంలో పులివెందుల మైనార్టీ నేతలు పాల్గొన్నారు. సోమవారం తాడేపల్లిలో ఏపీ మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ ఖాదర్ బాషా అధ్యక్షతన సమావేశం నిర్వహించగా ముఖ్య అతథులుగా సజ్జల రామకృష్ణా రెడ్డి, లేళ్ల అప్పిరెడ్డి, అంజాద్ బాషా, ఎమ్ ఎల్ సిలు ఇషాక్ బాషా, రుహుల్ల మరియు నాయకులు పాల్గొని ప్రసగించారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ మైనారిటీలకు ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని వీటిని ప్రజాక్షేత్రంలో ఎండగట్టి ప్రభుత్వ వైఫల్యాల ను తెలియజేస్తూ ఎప్పటికప్పుడు ప్రజల పక్షాన పోరాడాలన్నాడు. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గ అధ్యక్షుడు ముల్లా, బషీర్, ఓతురు రసూల్ తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ అభ్యర్థులు హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవాలి

**కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్**

యోగ దినోత్సవం సందర్భంగా జూన్ 20 21 తేదీల్లో నిర్వహించాల్సిన డీఎస్సీ పరీక్షలను జూలై 1 2లకు వాయిదా వేసిన సంగతి తెలిసింది పరీక్షా కేంద్రాల తేదీలను మార్చిన కొత్త హాల్ టికెట్లను ఈ నెల 25 నుంచి వెబ్సైట్లో అందుబాటులో ఉంచామని మెగా డీఎస్సీ కన్వీనర్ వెంకటకృష్ణారెడ్డి తెలిపారు అభ్యర్థులు వెంటనే హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకొని పరీక్ష కేంద్రాల తేదీలను నిర్ధారించుకోవాలని సూచించారు

# ప్రైవేట్ స్కూళ్లలో ఉచిత ప్రవేశాల గడువు పొడిగింపు

**కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ఏపీ రాష్ట్రంలోని ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఉచిత ప్రవేశాల కోసం ప్రభుత్వం గడువు పెంచింది. లాటరీ ద్వారా ఎంపికైన రెండో విడత జాబితా విద్యార్థులు తమ ప్రవేశాలను నిర్ధారించుకోవడానికి జులై 2వ తేదీ వరకు గడువు పొడిగిస్తూ సమగ్ర శిక్ష ఎస్‌పిడి బి.శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఎంపికైన విద్యార్థుల తల్లిదండ్రుల ఫోన్లకు మెసెజ్ వస్తుందన్నారు. పూర్తి వివరాల కోసం 18004258599ను సంప్రదించాలని కోరారు.

# ఇంటి ఓబయ్య పల్లె గ్రామంలో 104 ఆరోగ్య సేవలు







**లింగాల మేజర్ న్యూస్ :** లింగాల మండలంలోని ఇంటి ఓబయ్యపల్లి గ్రామంలో సోమవారం 104 ఉచిత ఆరోగ్య సేవలో డాక్టర్ ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో డాక్టర్ మాట్లాడుతూ 104 వాహనం ద్వారా ఉచిత ఆరోగ్య సేవలు లింగాల మండల వ్యాప్తంగా ప్రతి పల్లెకు వెల్లి అనారోగ్యాలను ఆరోగ్యవంతులుగా చేయడమే మా బాధ్యత అని ఆయన అన్నారు. అలాగే లింగాల హాస్పిటల్లో కూడా డాక్టర్ గౌతమి అందుబాటులో ఉంటారు. మండల వ్యాప్తంగా గర్భవతులైతేనేమి, షుగర్ పేషెంట్లు అయితే ఏమి, బిపి వారైతే నేమి, ఇలాంటి వారికి అక్కడ పరీక్షలు చేసి వారికి తగువైన వైద్యం అందించి టాబ్లెట్లు ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు.అలాగే ఇంటి ఓబయపల్లి గ్రామంలో పేషెంట్ సంఖ్య,మొత్తం ఒపీలు, 45 మంది, అందులో బీపీ వారు 16 మంది, షుగర్ వారు 10 మంది, బీపీ షుగర్ ఉన్నవారు 4, చిల్డ్రన్స్ 1 ఈ కార్యక్రమంలో, 104 వాహన సిబ్బంది, ఎమ్మెల్యే హెచ్ పి, ఏఎన్ఎం, ఆశవర్కర్లు పాల్గొన్నారు. ఏపీ రాష్ట్రంలోని ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఉచిత ప్రవేశాల కోసం ప్రభుత్వం గడువు పెంచింది. లాటరీ ద్వారా ఎంపికైన రెండో విడత జాబితా విద్యార్థులు తమ ప్రవేశాలను నిర్ధారించుకోవడానికి జులై 2వ తేదీ వరకు గడువు పొడిగిస్తూ సమగ్ర శిక్ష ఎస్ పి డి బి.శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఎంపికైన విద్యార్థుల తల్లిదండ్రుల ఫోన్లకు మెసెజ్ వస్తుందన్నారు.

# నేటి నుంచి పాలిసెట్ వెబ్ ఐచ్ఛికాల నమోదు

**కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** పాలిసెట్ కౌన్సెలింగ్‌లో భాగంగా కళాశాలలను, బ్రాంచ్‌లను ఎంపిక చేసు కోవడానికి వెబ్ ఐచ్ఛికాల నమోదుకు సోమవారం నుంచి జులై 5 వరకు అవకాశం కల్పించనున్నారు. జులై 6న వెబ్ ఐచ్ఛికాల మార్పు, 9న సీట్లు కేటాయిస్తారు. సీట్లు పొందిన విద్యార్థులు 10 నుంచి 14లోపు కళాశాలల్లో చేరాల్సి ఉంటుంది. 10నుంచి తరగతులు ప్రారంభ మవన్నాయి. ఈ నెల 30 నుంచి జులై ఒకటి వరకు 1-50 వేలు, జులై 2, 3న 50,001 నుంచి 90 వేలు, జులై 4, 5 న 90,001 నుంచి చివరి ర్యాంకు వరకు వెబ్ ఐచ్ఛికాల నమోదుకు అవకాశం కల్పించనున్నారు.

### షేర్ హోల్డర్లకు డివిడెండ్, ఉద్యోగులకు బోనస్ ప్రకటించిన ప్రొద్దుటూరు టౌన్ బ్యాంక్

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ప్రొద్దుటూరు టౌన్ బ్యాంక్ షేర్ హోల్డర్లకు 12% డివిడెండ్, ఉద్యోగులకు 14.5 శాతం బోనస్ ప్రకటించినట్లు బ్యాంక్ ఛైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన బ్యాంక్ ప్రగతిని వివరించారు. 2024-25లో రూ.1.35 కోట్లు ఆదాయం ఆర్జించామన్నారు. 16,662 ఖాతాలు, 2.55కోట్ల షేర్లు, 8,728 మంది షేర్ హోల్డర్లు ఉన్నారని తెలిపారు. ప్రొద్దుటూరు, కడప, ఎర్రగుంట్ల, బద్వేల్‌లో బ్యాంకు శాఖలు ఉన్నాయన్నారు.

## ఎస్ఐ తిమోతికి సన్మానం



**కలసపాడు మేజర్ న్యూస్ :** ఇటీవల కలసపాడుకు బదిలీపై వచ్చిన ఎస్ఐ తిమోతికి, ఉపాధ్యాయుడు కారు.జె .ప్రవీణ్ కుమార్ (చిన్ను) పోలీస్ స్టేషన్లో లో కలిసి శాలువా కప్పి, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ ఎస్ఐ తిమోతి పోలీస్ స్టేషన్‌కు రావడం చాలా సంతోషంగా ఉందని, మండలములో శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఎస్ఐ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూస్తానని శాంతి భద్రతలు పై ప్రత్యేక దృష్టి పెడతాను అని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగదాసరి రవిక్రీస్తుధారి, వర్ర దయామూర్తి, పబ్బతి ప్రసన్న, మానం వెంకట్ రాబర్ట్ పాల్గొన్నారు.

## నేడు 7126 మందికి పింఛన్ల పంపిణీకి సర్వం సిద్ధం

### 131 మంది సచివాలయ ఉద్యోగులచే పంపిణీ : ఎంపీడీవో రామకృష్ణ



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని 15 సచివాలయాల పరిధిలో నేడుమంగళవారం 7126 మందికి 3,03, 91,500 రూపాయలు పింఛన్ దారులకు పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీవో ఓ రామకృష్ణ ప్రకటనలో తెలిపారు. ఎంపీడీవో హరికృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులకు నగదు విత్ డ్రా చేసి ఇవ్వడంజరిగిందని మంగళవారం ఉదయం7 గంటల నుంచి పించన్దారుల ఇంటి వద్దనే' సచివాలయ ఉద్యోగులు పింఛన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పింఛన్ల పంపిణీ లో ఉద్యోగస్తులు అలసత్వం వహించరాదని, అలసత్వం వహిస్తే వారి మీద క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. మండలంలో 131 మంది సచివాలయ సిబ్బందితో పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు.

## బ్రౌన్ గ్రంథాలయానికి పోటీ పరీక్షల పుస్తకాల బహూకరణ




**పెండ్లిమర్రి మేజర్ న్యూస్** ఒంటిమిట్టకు చెందిన వాల్‌మార్ట్ సీనియర్ మేనేజర్ గాదంశెట్టి సాయి 6వేల రూపాయల పోటీ పరీక్షల కొత్త పుస్తకాలను సోమవారం సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం గ్రంథాలయ సహాయకులు జి.హరి భూషణ రావు, జూనియర్ అసిస్టెంట్లు ఆర్.వెంకట రమణ, ఎం.మౌనికలకు అందజేశారు. పరిశోధన కేంద్రం సంచాల కులు ఆచార్య జి.పార్వతి మాట్లాడుతూ గాదం శెట్టి సాయి బహూకరించిన అమూల్యమైన గ్రంథాల్లో ప్రస్తుతం ఉద్యో గార్థులకు పనికివచ్చే ఇండియన్ పాలిటీ, ఎ బ్రీఫ్ హిస్టరీ ఆఫ్ మోడరన్ ఇండియా, యుపి ఎస్సి సిఎస్ఇ డీకోడ్ ఎథిక్స్, ఏన్సియంట్ అండ్ మెడీవియల్ ఇండియా, ఇండియన్ ఆర్ట్ అండ్ కల్చర్, ఆంధ్రప్రదేశ్ చరిత్ర, ఇండియన్ ఎకానమీ, ఆక్స్‌ఫర్డ్ స్టూడెంట్ అట్లాస్ ఫర్ ఇండియా, 6,వ తరగతి నుండి 12వ తరగతి వరకు ఉన్న ఎన్‌సిఆర్‌టిఇ పుస్తకాలు, ఇంగ్లీష్ (ఎస్అండ్ఎస్‌పబ్లికేషన్స్ అనేవి ఉన్నాయన్నారు. గ్రంథాలయానికి పుస్తకాలను బహూకరించిన గాదంశెట్టి సాయిని యోగి వేమన విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జ్ వైస్‌ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీని వాసరావు, ఇన్‌ఛార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య పుత్తా పద్మ అభినందించారు. సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధ కులుడా? భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి, డా॥ చింతకుంట శివారెడ్డి, గ్రంథాలయ సహాయకులు ఎన్.రమేశ్ రావు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## విశ్వమాత సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో గోశాల ఏర్పాటు



**కలసపాడు మేజర్ న్యూస్** కలసపాడు మండలం మండల కేంద్రంలో అంకాలమ్మ దేవస్థానం నందు విశ్వమాత గోసంరక్షణ సమస్థ కమిటీ సభ్యులు చేగిరెడ్డి రామకృష్ణరెడ్డి, ఖాతాలక్ష్మి దేవి ఆధ్వర్యంలో మహిళా మూర్థులకు గోవు ఉపయోగాలు గురించి రామకృష్ణ రెడ్డి మాట్లా డుతూ గోమాత లేని నాడు భూమాత లేదు,గో ఆధారిత వ్యవసాయం చేద్దాం భూసారాన్ని పెంచుద్దాం, గోవుత్పత్తులు వాడుదాం మానవ మనుగడ కాపాడుదాం,గో మాత ద్వారా ప్రకృతి మాతతో మమేకమౌదాం,గో మాతను రక్షిదాం సనాతన ధర్మాన్ని కాపాడుదాం. గో సంరక్షణ నిమిత్తం గోపాలకులకు (మహిళలకు) గోవుని, 1/4 ఎకరం భూమిని గో గ్రాసం నిమిత్తం నెలకు ఐదువేల రూపాయిలు ఆదాయం అందించబడును. ఉచితముగా గో ఉత్పత్తుల గురించి శిక్షణ ఇవ్వబడును. గోఉత్పత్తులు తయారు చేసి, గోశాలకు అందించిన వారికి అదనముగా జీతము అందించబడును. గోపాలకులు నెలకు 10 రోజులు గోశాలలో సేవ చేయవలసి వుంటుంది. గోపాలకుల వద్దనైనా, రైతులవద్దనైనా పొలం ఉంటే గో గ్రాసమునకై లేదా గోశాల కొరకై సమస్థ కొనుగోలు చేసి వారి జీవితం అంతా గోవు కొంత మూలదనం ఇవ్వబడును. దేశవ్యాప్తంగా యాభై వేల గోశాలలు. యాభైలక్షల గోమాతలతో, యాభై లక్షల స్త్రీమూర్తుల కు అందించలని ఆశయంతో ప్రధానమంత్రి నరేంద్రమోడి బాటలో ఈ సమస్థ అంటే "విశ్వమాత సోషల్ సర్వీస్ సొసైటీ" నడుస్తుంది. గో సంరక్షణ విషయంలో, సమస్థ పూర్తి భాధ్యతలు వహించి, సహాయ సహకారాలు అందించగలరని వారు తెలిపారు

## ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించడమే లక్ష్యం

### ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా

### మొదటి అడ్మిషన్ అందజేసిన డైరెక్టర్




**వేంపల్లె మేజర్ న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించడమే ట్రిపుల్ ఐటీల ప్రధాన లక్ష్యమని ఆర్కేవ్యాలీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా అన్నారు. సోమవారం కౌన్సిలింగ్ ప్రక్రియ కు సంబంధించి ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీకి ఎంపికైన అన్నమయ్య జిల్లా, వీరబల్లి మండలం, పెద్దపాడు గ్రామానికి చెందిన మేఘన విద్యార్థినికీ మొదటి అడ్మిషన్ ని అందజేశారు. శ్రీ సత్యసాయి జిల్లా, బుగ్గపట్నంకు చెందిన హరీష్ కీ రెండో అడ్మిషన్, కర్నూలు జిల్లా, దేవరకొండ మండలం, ఆలూరు దిన్నె గ్రామానికి చెందిన మహేశ్వరి మూడో అడ్మిషన్ పొందారు. ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ ప్రవేశానికి 1060 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. తొలిరోజు కౌన్సిలింగ్ ప్రక్రియ కింద 538 మంది విద్యార్థులను పిలవగా 481 మంది హజరై అడ్మిషన్లు పొందారు. అలాగే ఈ కౌన్సిలింగ్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు చేశామని, దూర ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు, తల్లిదండ్రులకు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు డైరెక్టర్ వెల్లడించారు. తొలి రోజు కౌన్సిలింగ్ ప్రక్రియలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రశాంతంగా జరిగిం దన్నారు. జులై 1న రెండో రోజు కౌన్సిలింగ్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి రవికుమార్, అకాడమిక్ డీన్ రమేష్, అసోసియేట్ డీన్స్ రాఘవరెడ్డి, రఫీ, నవీన్, ఫైనాన్స్ అధికారిణి కోటేశ్వరి, ఇంజనీర్ అధికారులు లింగమూర్తి, జ్ఞాన వెంకట్, క్యాంపస్ మెయింటనెన్స్ పవన్ కుమార్, కోఆర్డినేటర్ శ్రీకాంత్ రెడ్డి, పిఆర్ఓ తిరుపతి రెడ్డి తదితర అధ్యాపక, ఇతర బృందం సభ్యులు పాల్గొన్నారు.

## పశువులకు మిశ్రమ దాణా తయారీ- ఉపయోగాలపై ఒకరోజు శిక్షణ



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** మండలంలోని గోపవరం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర పశు వైద్య కళాశాలలో సోమవారం పశు పోషణ విభాగం వారు జాతీయ మాంస పరిశోధనా సంస్థ హైదరాబాదు వారి సౌజన్యంతో "పశువులకు మిశ్రమ దాణా తయారీ– ఉపయోగాలు" అనే అంశంపై ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస ప్రసాద్ మాట్లాడుతూ పశువుల నుంచి వచ్చే పాలు ద్వారా మాత్రమే కాకుండా పాల ఉప ఉత్పత్తుల ద్వారా రైతులు స్థిరమైన ఆర్థిక మరియు ఉపాధి భరోసా పొందవచ్చని ఇందులో కొన్ని శాస్త్రీయ పద్ధతులను ఉపయోగించడం, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవడం, సరైన మోతాదులో దాణా, ఖనిజ మిశ్రణం వాడకం వలన పెట్టుబడి వ్యయం తగ్గించుకోవచ్చని సూచించారు. తరువాత పశుపోషణ విభాగం అధిపతి డాక్టర్ రమణారెడ్డి, డాక్టర్ రాజ కిషోర్, డాక్టర్ ఇందిర, డాక్టర్ త్రివేణి, డాక్టర్ జ్ఞాన చరిత, డాక్టర్ భార్గవి, డాక్టర్ విజయకుమార్ లు పశువుల పెంపకంలోని మెలకువలు వసతి, పోషణ, ఆదాయ వ్యయాలు, పథకాలు, వ్యాధులు, చికిత్స తదితర అంశాలపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు, మాధవరం, కొర్రపాడు, నక్కల దీన్నే, బద్వేలు, గోపవరం, పోట్లదుర్తి ప్రాంతాల నుంచి 45 మంది రైతులు పాల్గొన్నారు.

## శక్తి యాప్ మహిళలకు శ్రీరామరక్ష

### మహిళా పిఎస్ ఇన్‌స్పెక్టర్ ఇదురుబాష



**మైదుకూరు మేజర్ న్యూస్ :** మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ పి.నారాయణరెడ్డి అధ్యక్షతన మహిళల భద్రత హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా మైదుకూరు మహిళా పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇదురుబాషహాజరై శక్తియాప్ వలన ఉపయోగాలు, మహిళల రక్షణకు ఇది ఎంతగానో దోహదపడు తుందనే విషయాన్ని విద్యార్థులకు వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో శక్తి యాప్ ఎలా పనిచేస్తుందో ప్రాక్టికల్ డెమో ద్వారా వివరించారు. అలాగే మహిళల హక్కులు, సంబంధిత చట్టాలు, వాటి అమలు ప్రక్రియపై సమగ్ర అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శుభాన్ సాహెబ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. పి.వి. కృష్ణారెడ్డి, ఆంగ్ల విభాగ అధ్యాపకులు శ్రీ రాధారాం మరియు ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుదారులకు త్వరిత పరిష్కారం

## జాయింట్ కలెక్టర్ అదితి సింగ్



**కడప ప్రతినిధి – మేజర్ న్యూస్** పీజీఆర్ఎస్ కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు త్వరితగతిన పరిష్కారం అందించాలని జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సబా భవన్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ అదితి సింగ్,వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ మాట్లాడుతూ... ఫిర్యాదులకు అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని సూచిస్తూ.. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.

**ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన కొన్ని ఫిర్యాదులు..**

ఎర్రగుంట్ల మండలానికి చెందిన ధనలక్ష్మి అనే మహిళ పీజీ వరకు చదువుకున్నానని ఎర్రగుంట్లలో బాలాజీ ఆశ్రమంలో టేక్ కేర్ ఉద్యోగం ఇప్పించి ఉపాధి కల్పించాలని అర్జీని సమర్పించారు. సిద్ధవటం మండలం ఎసవపేట గ్రామానికి చెందిన శాంతమ్మ అనే మహిళ కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నానని ఇటీవల భర్త చనిపోయారని వితంతు పింఛను మంజూరు చేయాలని అర్జీని సమర్పించారు. కమలాపురం మండలం పెద్దచెప్పలి గ్రామానికి చెందిన వెంకట సుబ్బమ్మ అనే మహిళా మా గ్రామంలో మూడు సెట్ల స్థలం ఉందని మా స్థలం పక్కన ఉన్న రాస్తాతో కలిపి మా స్థలాన్ని దౌర్జన్యంగా ఆక్రమించారని భూ సమస్యను పరిష్కరించాలని అర్జీని సమర్పించారు. కార్యక్రమంలో ఎస్డీసీ, ఇన్చార్జ్ డిఆర్ఓ వెంకటపతి, డ్వామా పిడి ఆది శేషారెడ్డి, డిఆర్డిఏ పిడి రాజ్యలక్ష్మి,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆర్థిక పరిపుష్టిపై పోస్టర్లను ఆవిష్కరించిన జేసీ

**కడప ప్రతినిధి – మేజర్ న్యూస్** సంతృప్తి కరమైన ఆర్థిక పరిపుష్టిపై 3 నెలల పాటు నిర్వహించే క్యాంపెయిన్‌కు సంబంధించి.. కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ, బ్యాంకింగ్ రంగం ప్రచురించిన పోస్టర్లను ఎల్డిఎం, బ్యాంకు అధికారులతో కలిసి సోమవారం సభాభవన్‌లో జిల్లా జేసీ అదితిసింగ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమాజంలో ప్రతి కుటుంబానికి ఆర్థిక పరిపుష్ఠి చేకూరేలా.. జిల్లాలో ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించడం, బ్యాంకింగ్ యాక్సెస్‌ను విస్తరించడం, డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించడంతో పాటు విస్తృతంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల అమలు వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాల్సి ఉందన్నారు. ప్రజలను ఆర్థికంగా చైతన్యవంతం చేయడం, సామాజికంగా శక్తివంతం చేయడంలో జిల్లా యంత్రాంగం, బ్యాంకర్లు ఆయా శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.




# సీఎం చంద్రబాబు నాయుడు, లోకేష్‌ను కలిసిన సర్పంచ్ సుధాకర్

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అలాగే ఐటి శాఖ మంత్రి నారా లోకేష్‌ను విజయవాడ పార్టీ కార్యాలయంలో పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సమస్యలపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సానుకూలంగా స్పందించి తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారన్నారు.



# ఫిర్యాదు దారులకు చట్టపరిధిలో న్యాయం

## జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్

**కడప ప్రతినిధి – మేజర్ న్యూస్** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన ఫిర్యాదు దారులకు చట్ట పరిధిలో న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ పోలీసు అధికారులను ఆదేశించారు.. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. జిల్లా నలు మూలల నుండి విచ్చేసిన ప్రజలతో ఎస్పీ ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులకు పోలీసు సిబ్బంది ప్రశాంతంగా తమ సమస్యను వివరించడానికి సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో డి.టి.సి డీఎస్పీ అబ్దుల్ కరీం, మహిళా పి.ఎస్ డి.ఎస్పీ బాలస్వామి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# నారా లోకేష్‌ను కలిసిన తెదేపా నాయకుడు

**కలసపాడు మేజర్ న్యూస్** తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కలిసిన కలసపాడు మండల టిడిపి నాయకుడు చంద్రగిరి ప్రహ్లాద రెడ్డి. జూన్ నెలలో 26-06-25 న కలసపాడు మండల పార్టీ ఆఫీస్‌లో రంతు తనపై చేసిన దాడి గురించి, రితేష్ రెడ్డి పోలీసులతో తనను తీవ్రంగా వేధించడాన్ని మంత్రి లోకేష్‌కు వివరించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. లోకేష్ దీనిపై విచారణ జరిపిస్తానని హామీ ఇచ్చారని ప్రహ్లాద రెడ్డి తెలిపారు



# నాఫెడ్ సంస్థకు భూమి కేటాయింపు హర్షనీయం

**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** నాఫెడ్ సంస్థకు భూమి కేటాయింపు చెస్తు వైయస్సార్ కడప జిల్లా కలెక్టర్ మైదుకూరు తాహశిల్దార్‌ను అదేశించడం సంతో షకరమని పట్టణ బీజేపీ నాయకులు బి.పి.ప్రతాప్ రెడ్డి అన్నారు. ఈసందర్భంగా మైదుకూరు తాహశీల్దార్ తోపాటు కలెక్టర్ చెరుకూరి శ్రీధర్‌ను కలిసి బీజేపీ నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఉత్తర్వులతొ మైదుకూరు నాపేడ్ సంస్థ రాకకు అడ్డంకులు తొలగినట్లే నని ప్రతాప్ రెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో బి.పి.ప్రతాప్ రెడ్డి,ఎ.శేఖర్ రెడ్డి, బి.సి. గుర్రప్ప, జీ.రాజమోహన్ రెడ్డి మరియు బండి.రెడ్డయ్య పాల్గొన్నారు.



# వై కోడూరులోని శివాలయ పున:నిర్మాణానికి రూ. 10 లక్షలు వితరణ



**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** మండల పరిధిలోని వై కోడూరు గ్రామంలో పురాతన శివాలయం పునః నిర్మాణానికి గ్రామ పెద్దలు, ప్రజలు శ్రీకారం చుట్టారు. ఆలయ నిర్మాణానికి తమ వంతు సహకారంగా గ్రామానికి చెందిన రామిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు రూ.5 లక్షలు, కొత్తపు శ్రీనివాసులు రెడ్డి రూ. 5 లక్షలు విరాళంగా అందించారు. సోమవారం ఈ నగదు మొత్తాన్ని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలకు అందించారు. ఆలయ కమిటీ చైర్మన్ మల్లు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ 200 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన అగస్త్య లింగేశ్వర స్వామి ఆలయ పునః నిర్మాణానికి దాతలు సహకరించడం ఆనందంగా ఉందని, ఆలయ పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఆలయ నిర్మాణానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు రంగారెడ్డి, రామచంద్రారెడ్డి, హరీష్ రెడ్డి, సర్పంచ్ వాసుదేవ రెడ్డి, మాజీ సర్పంచ్ శివారెడ్డి, గ్రామ పెద్దలు పురుషోత్తం రెడ్డి, అంకిరెడ్డి, గోపాల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలారెడ్డితో విజయ జ్యోతి భేటీ

**కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** వైఎస్సార్ కడప జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎన్డీ విజయజ్యోతి సోమవారం విజయవాడలో పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా రాజకీయాలపై ఆమెతో సంపూర్ణంగా చర్చించారు. షర్మిలా రెడ్డి పలు కీలక మార్గదర్శకాలు అందించారు. ముఖ్యంగా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలందరూ ప్రజల్లోకి వెళ్లాలని, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వైఫల్యాలును ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించాలని, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేస్తున్న ఆర్భాటాలను పోల్చి చెప్పాలని, వైయస్సార్



కాంగ్రెస్ పార్టీ కేడర్ను కాంగ్రెస్ పార్టీలోకి మారే విధంగా కృషి చేయాలన్నారు. 2029 సాధారణ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి ఎంతో కీలకమైనవని, ఫలితాల దిశగా చక్కటి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉందని ఆమె స్పష్టం చేశారు. అసెంబ్లీ కోఆర్డినేటర్లు గ్రామ స్థాయి, మండల స్థాయిలో జనాదరణ పొందే కార్యక్రమాలు నిర్వహిస్తూ ఓటు బ్యాంకు నిర్మాణానికి కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థలు ఎన్ ఎస్ యు ఐ, యూత్ కాంగ్రెస్, మహిళా సంఘాల పనితీరును పరిశీలించాలని, పనిచేసే వారికే పార్టీ పదవులు ఉంటాయని, పనిచేయని వారి వివరాలు రాష్ట్ర కార్యాల యం పంపించాలని సూచించారు. అలాగే, 2026లో జరగనున్న కడప నగర వార్డు ఎన్నికల దృష్ట్యా ఇప్పటినుంచి సిద్ధమవ్వాలని ఆమె హితవు పలికారు.